క్లుప్తంగా

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

చిగురుమామిడి: ఎల్కతుర్తిలో 27న నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలిరావాలని పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షులు మామిడి అంజయ్య, జిల్లా నాయకుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి కోరారు. శుక్రవారం నవాబుపేటలో సభ పోస్టర్‌ను కార్యకర్తలతో ఆవిష్కరించారు. ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్‌పార్టీకి తగిన గుణపాఠం చెప్పేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షుడు రామోజు కృష్ణమాచారి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, గ్రామశాఖ అధ్యక్షుడు వేణు, మాజీ కో ఆప్షన్ సభ్యుడు మక్బూల్‌పాషా, నాయకులు శరబందరెడ్డి, కిష్టారెడ్డి, సతీశ్, రవీందర్, ఆగయ్య, కూతురు రాజిరెడ్డి, ఎడెల్లి మల్లయ్య పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య తెలంగాణ లక్ష్యం



పార్టీ జెండా ఎగురవేస్తున్న నాయకులు

జమ్మికుంట: ప్రజాస్వామ్య తెలంగాణ లక్ష్యంగా టీపీఎఫ్(తెలంగాణ ప్రజా ఫ్రంట్)పని చేస్తోందని రాష్ట్ర కన్వీనర్ నాగభూషణం, కోకన్వీనర్ గొల్లూరు ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో కరీంనగర్ జిల్లా సమావేశం నిర్వహించారు. ఖనిజసంపద, గుట్టలు, ఇసుకను విధ్వంసం చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ప్రజాస్వామ్యం, ఆదివాసుల హక్కులను కాపాడాలని, కేంద్ర ప్రభుత్వం మవోయిస్టులతో చర్యలు జరపాలన్నారు. అనంతరం టీపీఎఫ్ నూతన జిల్లా అధ్యక్షుడిగా ఆరెల్లి మల్లగౌడ్, ప్రధాన కార్యదర్శి అంజన్న, ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి, కార్యవర్గ సభ్యులను ఎన్నుకొని పార్టీ జెండా ఎగురవేశారు. రైతంగా సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి కొత్తూరు ఇంద్రసేన, పౌరహక్కుల సంఘం జిల్లా కార్యదర్శి గడ్డం సంజీవ్, పాపన్నగౌడ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల వ్యాపారంలో యువతకు అవకాశాలు



మాట్లాడుతున్న స్వరూప

జమ్మికుంట: చిరుదాన్యాల వ్యాపారంలో యువతకు అవకాశాలున్నాయని ప్రిన్సిపల్ డా.రమేష్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. మిల్లెట్స్ వ్యాపార నిర్వాహకులు సుంకిశాల స్వరూప, రాధ విద్యార్థులకు వ్యాపార నిర్వహణ, మెలకువలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కన్వీనర్ రాజేంద్రం, వైస్ ప్రిన్సిపల్ ఓదెల్‌కుమార్, గణేష్, రమేష్, రాజుకుమార్, రవి, రవీందర్, మాధవి, కిరణ్‌కుమార్, ఉమాకిరణ్, అరుణ్‌రాజ్ పాల్గొన్నారు. హెల్త్ క్లబ్, జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శుభ్రతపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో స్త్రీ వైద్య నిపుణులు వి.రాణి విద్యార్థినులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న మహేశ్, తదితరులు

చొప్పదండి: చొప్పదండి వ్యవసాయ మార్కెట్‌ను రాష్ట్రంలోనే ఉత్తమ మార్కెట్‌గా తీర్చిదిద్దుతామని ఏఎంసీ చైర్మన్ కొత్తూరి మహేశ్ అన్నారు. మార్కెట్‌లో రైతులకు ధాన్యం పోయడానికి స్థలం సరిపోకపోవడంతో రైతుల కోసం ఇంటిగ్రేటెడ్ స్థలం ఇప్పించినందుకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు రైతులు, పాలకవర్గం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మహేశ్ మాట్లాడుతూ రైతులు యార్డును ఉపయోగించుకోవడానికి అనుమతి ఇప్పించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు చిలుక సంజీవ్, కొత్తపల్లి నవీన్ కుమార్, జక్కుల అనిల్, పెరుమాండ్ల రవిందర్, ఈర్ల స్వామి, పత్తిపాక నరేశ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్‌ఐగా పదోన్నతి

జమ్మికుంట: జమ్మికుంట టౌన్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న జి.సదయ్య ఏఎస్‌ఐగా పదోన్నతి పొందారు. సీఐ రవి శుక్రవారం సదయ్యను అభినందించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పలువురు పోలీసులు పాల్గొన్నారు.

తస్మాత్ జాగ్రత్త..

- వేసవి సెలవుల్లో అప్రమత్తంగా లేకుంటే అంతే
- ఈత సరదా ప్రాణాలకు ముప్పు
- గతంలో నలుగురు విద్యార్థులు, స్కూల్ కరస్పాండెంట్ మృతి



జయ చైతన్యానంద(ఫైల్)



చాడ రంగారెడ్డి(ఫైల్)



ముత్తా ఓదేలు(ఫైల్)



ఏనుగుల అనిల్ (ఫైల్)



జంగపల్లి గ్రామ చెరువులో మృతదేహం కోసం గాలింపు (ఫైల్)

గన్నేరువరం: చిన్నారులు, యువత, ఈత సరదా వారి కుటుంబాల్లో విషాదం నింపుతోంది. ఈత రాకపోవడం, ప్రమాదకర ప్రదేశాల్లో హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో చెరువు, కుంటలు, నీటి ట్యాంకుల వద్దకు వెళ్లి ప్రమాదాల బారిన పడుతున్నారు. తల్లిదండ్రులు అప్రమత్తంగా లేకుంటే అంతే సంగతులు. ప్రభుత్వం, ప్రైవేట్ స్కూల్, కాలేజీలకు వేసవి సెలవులు ప్రారంభమయ్యాయి. సెలవుల్లో చెరువు, కుంటల వైపు వెళ్లే అవకాశం ఉంటుంది. తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ ఉండాలి. ఇంట్లోనే చెస్, క్యారం వంటి ఆటలు ఆడుకునేలా ఏర్పాట్లు చేయాలి.

ప్రమాదాలకు కారణాలు...

- ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత మిషన్ కాకతీయ పథకంలో చెరువు, కుంటలను అభివృద్ధి చేశారు. అలాగే జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో కూలీలతో మట్టి తరలింపు కోసం పనులు చేయడంతో లోతు ఎక్కువకావడం తోపాటు పెద్దపెద్ద గోతులు ఏర్పడ్డాయి.
- రాజన్నసిరిసిల్ల జిల్లా కొదురుపాక వద్ద నిర్మించిన మిడ్ మానేరు ప్రాజెక్టుతో మండలంలోని చెరువు, కుంటల్లో నేటికి నీటి నిల్వ ఉంది. వీటిలో చేపట్టిన పనుల వల్ల ఏర్పడిన గుంతల్లో నీటితోపాటు బురద పేరుకపోయి ఉంటుంది. ఈత కొట్టేందుకు వెళ్లి బురదలో కూరుకపోయి చనిపోతున్నారు.

జరిగిన ప్రమాదాలు

- 2020 మేలో జంగపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థులు ముత్తా ఓదెలు, ఎనుగుల అనిల్ గ్రామ చెరువులో నీటి మునిగి చనిపోయారు. వీరి కుటుంబసభ్యులు గొర్రెలకు స్నానం చేయించడానికి చెరువు వద్దకు వెళ్లగా వారి వెంట వెళ్లారు. ఈత కోసం చెరువులోకి వెళ్లి మృత్యువాత పడ్డారు.
- పారువెల్ల గ్రామంలో ఓ విద్యార్థి నీటి ట్యాంకులో ఈత కోసం వెళ్లి మృత్యువాతపడ్డాడు.
- మండలంలోని గుండ్లపల్లికి చెందిన ఎస్ఆర్‌కే ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ చాడ రంగారెడ్డి(45) అతని చిన్న కుమారుడు జయచైతన్యానంద(9) 2024 ఏప్రిల్ 24న మానేరు డ్యాం బ్యాక్ వాటర్‌లో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందారు. పెద్ద కుమారుడు జయకౌశిక్ రెడ్డి తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు.



ఇంట్లోనే ఉండేలా చూసుకోవాలి

వేసవి సెలవుల్లో పిల్లల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి. చెరువులు, కుంటల్లోకి ఈత కోసం పంపించొద్దు. స్నేహితులతో కలిసి దూర ప్రాంతాలకు వెళ్లనీయొద్దు, మైనర్లను డ్రైవింగ్‌కు దూరంగా ఉంచాలి. వీలైనంత వరకు ఇంట్లోనే ఉండేలా చూసుకోవాలి. సంప్రదాయాలు, విలువలు గూర్చి చెప్పే ప్రయత్నం చేయాలి.

– ఎస్సై తాండ్ర నరేష్, గన్నేరువరం

హెచ్చరిక, సూచికబోర్డులు ఏర్పాటు చేయాలి

- మండలాన్ని ఆనుకొని మిడ్ మానేరు ప్రాజెక్టు ప్రధాన కుడికాల్వ, లోయర్ మానేరు ప్రాజెక్టులున్నాయి. గన్నేరువరం, జంగపల్లి, మాదాపూర్, గుండ్లపల్లి, పారువెల్ల గ్రామాల సమీపంలోనే చెరువులు, కుంటలున్నాయి. ఈత కోసం సమీప గ్రామాల విద్యార్థులు, యువకులు వెళ్లే అవకాశం ఉంది. ప్రమాద హెచ్చరిక, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి.

ప్రమాదాలను ఇలా నివారించవచ్చు

- పెద్దల పర్యవేక్షణలోనే ఈత నేర్చుకోవాలి.
- చెరువులు, కుంటల్లోకి దిగేముందు జాగ్రత్తలు పాటించాలి.
- లోతు ఎక్కువ ఉన్న ప్రాంతంలో దూకడం, ఈత కొట్టడం చేయొద్దు, పూర్తిగా ఈత వచ్చే వరకు లోతైన ప్రాంతాలకు వెళ్లొద్దు.
- ఈత నేర్చుకోవాలనే ఉత్సాహం పిల్లలపై కుటుంబ సభ్యులు దృష్టి సారించాలి.
- ఈత వచ్చినవారు లేకుండా నీటి నిల్వప్రాంతాలకు వెళ్లొద్దు
- స్నేహితులు బలవంతం చేస్తున్నారని ఈత రాకున్నా చెరువు, కుంటలు, వాటర్ ట్యాంకు, బావుల్లోకి దిగే సహసం చేయొద్దు.

‘భూ భారతి’తో శాశ్వత పరిష్కారం

కలెక్టర్ పమేలా సత్పతి

జమ్మికుంట/ఇల్లందకుంట: రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం జమ్మికుంట, ఇల్లందకుంటలో భూ భారతిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ధరణిస్థానంలో నాణ్యమైన సేవలు అందించడానికి కొత్త ఆర్‌వోఆర్ చట్టాన్ని చేసిందన్నారు. భూ భారతిలో భూమి కొనుగోలు, గిఫ్ట్ రిజిస్ట్రేషన్, తనఖా రిజిస్ట్రేషన్, పట్టామార్పు, మ్యూటేషన్ల వంటి కీలక అంశాలపై వివరించారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతీ ఒక్కరికి న్యాయం జరిగేలా చూడడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. భూభారతి చట్టంలో తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్‌కు అధికారం ఇవ్వడంతో రైతుల సమస్యలు సులువుగా పరిష్కారం అవుతాయని వివరించారు. ఆర్డీవో రమేశ్, తహసీల్దార్లు రమేశ్, రాణి, మున్సిపల్ కమిషనర్ ఎండీ.అయాజ్, జమ్మికుంట మార్కెట్ చైర్‌పర్సన్ పూల్లూరి స్వప్న పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

‘ట్రినిటి’లో క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్



కరీంనగర్‌రూరల్: ట్రినిటి ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం వల్లీ ఎంటర్‌ప్రైజెస్ ఆధ్వర్యంలో క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. మొత్తం 120 మంది విద్యార్థులు హాజరుకాగా 32 మందిని ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ఫౌండర్ దాసరి మనోహర్‌రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డిలు అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగేంద్ర సింగ్, వైస్ ప్రిన్సిపాల్ కిశోర్, ఏవో రాజశేఖర్‌రెడ్డి, ప్లేస్‌మెంట్ అధికారి ప్రవీణ్‌కుమార్, హెచ్‌వోడీలు బలరాం, శ్రీధర్, సంపత్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

★ **నేడు చొప్పదండి బంద్**

చొప్పదండి: జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడిని నిరసిస్తూ పట్టణంలోని మార్కెట్ చౌరస్తాలో విశ్వ హిందు పరిషత్ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం చేశారు. మృతులకు కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదాన్ని అణిచి వేయాలని కోరారు. ఉగ్రదాడికి నిరసనగా శనివారం చొప్పదండి పట్టణ బంద్‌కు పిలుపునిచ్చినట్లు హిందు సంఘాల ఐక్య వేదిక ప్రకటించింది. వ్యాపార, వాణిజ్యరంగాల ప్రజలు బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని కోరారు.

★ **తెలుగు సాహితీ సంబరాలకు ఆహ్వానం**

మానకొండూర్: ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరులో మే 10, 11వ తేదీల్లో జరిగే ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు మండలంలోని చెంజర్ల గ్రామానికి చెందిన జానపద గాయకుడు, కవి, రచయిత కొంటు సంపత్‌కు ఆహ్వానం అందింది. తన కవిత్వం, జానపదాను సంబరాల్లో ప్రదర్శించనున్నట్లు సంపత్ తెలిపారు.

★ **సీపీఐ గుండ్లపల్లి గ్రామశాఖ**

గన్నేరువరం: గుండ్లపల్లిలో శుక్రవారం సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పార్టీ మండల సహాయ కార్యదర్శి చొక్కాల శ్రీశైలం ముఖ్య అతిథిగా హాజరై గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా బోయిని తిరుపతి, సహాయ కార్యదర్శిగా కాల్వల రాజు నియమితులయ్యారు.

ఆర్థిక సాయం

చొప్పదండి: తోటి విద్యార్థి కుటుంబానికి రూ.20 వేలు అందించి ఉదారత చాటుకున్నారు మండలంలోని కాట్నపల్లి పాఠశాల 2003–04 పదో తరగతి విద్యార్థులు. గ్రామానికి చెందిన పరాంకుశం శారదకు లక్సెట్టిపేట మండలం దొనబండకు చెందిన వ్యక్తితో వివాహమైంది, వీరికి ఒక కూతురు, ఇటీవల శారద అనారోగ్యంతో మృతి చెందింది.

★ **రూ.40 వేలకు వేలం**

చిగురుమామిడి: సుందరగిరి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం ఆవరణలో శుక్రవారం నిర్వహించిన కొబ్బరికాయల వేలంను గ్రామానికి చెందిన గందె అనిల్‌కుమార్ రూ.నలభైవేలకు కైవసం చేసుకున్నారు. కొబ్బరి ముక్కల సేకరణకు నిర్వహించిన వేలంను ఓదెల మండలం చెందిన పర్శరాములు రూ.ఆరువేలకు దక్కించుకున్నారు.

★ **తప్పిన పెనుప్రమాదం**

శంకరపట్నం: మండలంలోని మెట్‌పల్లి గ్రామ శివారు వరిపొలాల్లో శుక్రవారం విద్యుత్ తీగతెగిపడింది. రైతులు పశుగ్రాసాన్ని కుప్పలు చేస్తుండగా పక్కనే విద్యుత్ వైర్లు తెగిపడగా పెను ప్రమాదం తప్పింది. విద్యుత్ అధికారులకు సమాచారం అందించగా రైతులు ఊపిరి పీల్చుకున్నారు.

క్రైం వార్తలు

★ **నీటిట్యాంకు గోడ కూలి చిన్నారి మృతి**

మానకొండూర్: నూతనంగా నిర్మిస్తున్న దాబా వద్ద నీళ్ల ట్యాంకు ఏర్పాటు చేయగా.. ప్రమాదవశాత్తు ట్యాంకు గోడ కూలి ఎనిమిదేళ్ల చిన్నారి మృతిచెందింది. సీఐ బి.సంజీవ్ వివరాల ప్రకారం.. చెంజర్ల గ్రామానికి చెందిన గొల్లెన కోమలత, సంతోష్ దంపతులకు ఇద్దరు కూతుళ్లు సంతానం. నేషనల్ హైవే రహదారి పక్కన ఉన్న స్థలంలో దాబా నిర్మించుకుందామని ఇటీవల నిర్మాణం చేపట్టారు. గురువారం సాయంత్రం ట్యాంకులో నీళ్లు నింపారు. శైనీశ్రీ ట్యాంకు పక్కన ఆడుకుంటూ ఉండగా గోడ కూలింది. ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

★ **ఇస్త్రీ పెట్టె చోరీ**

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం మెయిన్ రోడ్డు పక్కన ఉన్న లాండ్రీషాపులో శుక్రవారం ఇస్త్రీ పెట్టెను చోరీ చేశారు. గ్రామానికి చెందిన పావురాల రాజయ్య 15 ఏళ్లగాదుస్తులు ఇస్త్రీ చేస్తున్నాడు. టీ తాగి వచ్చే సరికి ఇస్త్రీ పెట్టె కనిపించ లేదని బాధితుడు తెలిపాడు.

★ **రెండు కార్లు ఢీ**

చిగురుమామిడి: మండలంలోని బొమ్మనపల్లి గ్రామ శివారులో శుక్రవారం రాత్రి రెండు కార్లు ఢీకొన్నాయి. ప్రమాదంలో ఇల్లంతకుంట మండలం భోగంపాడు గ్రామానికి చెందిన బద్దం రత్నాకర్‌రెడ్డి గాయపడగా 108లో హుజూరాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించామని, డ్రైవర్లు పరారయ్యారని పోలీసులు తెలిపారు.

★ **బావిలో పడి వృద్ధుల మృతి**

జమ్మికుంట: ప్రమాదవశాత్తు వ్యవసాయబావిలో పడి మండలంలోని మాచనపల్లి గ్రామానికి చెందిన ముప్పు మల్లయ్య(72) శుక్రవారం మృతి చెందాడని గ్రామస్తులు తెలిపారు. దాహార్తి తీర్చుకునేందుకు బావిలోకి దిగుతుండగా ప్రమాదవశాత్తు పడిపోయాడు. మృతునికి భార్య ఎల్లమ్మ, కొడుకు రాజయ్య ఉన్నారు.

వీణవంక: మతిస్థిమితం కోల్పోయిన మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన అంకూస్(78)ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో మృతి చెందాడు. కుమారుడు ఇబ్రహీం ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తోట తిరుపతి తెలిపారు.

★ **నేత కార్మికుడి మృతి**

చొప్పదండి: మండలంలోని రాగంపేట గ్రామానికి చెందిన నేత కార్మికుడు ఎలిగేటి లచ్చయ్య (62) పక్షవాతంతో అనారోగ్యానికి గురై మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వం కుటుంబ సభ్యులను ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

★ **ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై ఫిర్యాదు**

హుజూరాబాద్: సింగాపూర్, చిన్నపాపయ్యపల్లి, కందుగుల గ్రామాల్లోని చెట్లకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బీఆర్ఎస్ రంగులు వేయించారని దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం యువజన కాంగ్రెస్ నాయకులు ఎంపీడీవో కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.

★ **అంగన్‌వాడీ టీచర్‌పై తేనెటీగల దాడి**

హుజూరాబాద్: మండలంలోని తుమ్మనపల్లి గ్రామంలో శుక్రవారం అంగన్‌వాడీ టీచర్ ముత్యాల సరోజనపై తేనెటీగలు దాడి చేశాయి.

★ **గొర్రెల చోరీకి యత్నం**

హుజూరాబాద్: మున్సిపాలిటీ పరిధి దమ్మక్కపేటలో గురువారం రాత్రి ఇద్దరు వ్యక్తులు గొర్రెల చోరీకి యత్నించారు. కాపరులు ఒకరిని పట్టుకొని పోలీసులకు అప్పజెప్పామన్నారు. పట్టుబడిన వ్యక్తి పెద్దపాపయ్యపల్లెకు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. గొర్రెల కాపరి బీరప్ప ఫిర్యాదుతో విచారణ జరుపుతున్నామని పోలీసులు తెలిపారు.

★ **వరి పంట దగ్ధం**

చిగురుమామిడి: మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం కౌలు రైతు పోతుల రమేశ్ వరి పంట కాలిపోయింది. ఓ పక్క పంట కోస్తుండగానే మరోవైపు వరి కాలిపోయిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ఏఈఓ అఖిల, ఆర్ఐ అరుణ్‌కుమార్ రైతు సాగుచేసిన పంటను పరిశీలించారు. కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణరెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, సమ్మయ్య సంఘటనా స్థలానికి చేరుకొని రైతును ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు.



చొప్పదండి: మండల కేంద్రంలోని పాతవెదురుగట్ట రోడ్డులో నల్లా లీకేజీతో నీరంతా రోడ్డు వెంబడిపారుతోంది. మూడు నెలలుగా లీకేజీకి మరమ్మతు చేయడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. నల్లా వచ్చిన ప్రతిసారి రోడ్డుపైకి నీరు వస్తుదటంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కరించడం లేదని వాపోతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
నాగరాజు, మున్సిపల్ కమిషనర్, చొప్పదండి, సెల్ నంబర్ : 99492 67882

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

అవగాహన ర్యాలీ

ఇల్లందకుంట: ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకటరమణ సందర్శించారు. మలేరియా దినోత్సవం సందర్భంగా ఆరోగ్యకేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రపంచ మలేరియా దినోత్సవ అవగాహన ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే తో దోమలు వృద్ధి చెందకుండా నిర్మూలించవచ్చన్నారు. అనంతరం పీహెచ్‌సీలోని వివిధ రికార్డులను పరిశీలించారు. ఫార్మసీలోని మందుల నిల్వ, లేబొరేటరీ, ఎన్సీడీ క్లినిక్‌ను సందర్శించి రక్తపోటు, డయాబెటీస్ రోగులకు అందుతున్న సదుపాయాల గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో నార్మల్ డెలివరీలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారి డా.తులసిదాస్, డా.కళ్యాణ్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, సూపర్‌వైజర్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



చెల్పూర్‌లో అవగాహన ర్యాలీ తీస్తున్న వైద్య సిబ్బంది

హుజూరాబాద్: చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మలేరియా దినోత్సవం పురస్కరించుకొని వైద్య సిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించామని వైద్యాధికారి డా. మధు తెలిపారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదిరతులు ఉన్నారు.

కొవ్వొత్తులతో నివాళి, నల్ల బ్యాడ్జీలతో నిరసన



జమ్మికుంటలో నల్ల బ్యాడ్జీలతో ముస్లింల నిరసన



చిగురుమామిడిలో కొవ్వొత్తులతో ర్యాలీ

హుజూరాబాద్: జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన పర్యాటకులకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం రాత్రి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఉగ్రవాదులపై కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

జమ్మికుంట: పట్టణంలోని మసీద్ ఖురేషిలో ముస్లిం మైనార్టీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన ర్యాలీ, మసీద్‌లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

మానకొండూర్: మండల కేంద్రంలో ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో నల్లా బ్యాడ్జీలతో నిరసన తెలిపారు.

గంగాధర: పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని గంగాధర ముస్లింలు తీవ్రంగా ఖండించారు. మజీద్ ఆవరణలో మౌనం పాటించి నివాళి అర్పించారు. దేశ భద్రతకు, సమగ్రతకు ప్రతి పౌరుడు బాధ్యతగా నిలవాలని పిలుపునిచ్చారు.

గన్నేరువరం: మండలంలోని గుండ్లపల్లిలో అఖిల పక్షం ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళి ఆర్పించారు. నాయకులు ముల్కల మల్లేశం, బామండ్ల రవీందర్, బొల్లి రవిందర్, ఎర్రల రాజయ్య, చాడ సతీష్‌రెడ్డి, కాల్వ పెద్ద కొమురయ్య, చింతల రవి, కురుమేల్లి రమేష్, పంబాల ఎల్లయ్య, తాళ్లపెల్లి పర్శరాములు, కురుమేల్లి సంతోష్, రేవోజ్ కృష్ణమాచారి, యాలాల తిరుపతి, ధర్మపురి శ్రీనివాస్, పురం కిరణ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ప్లకార్డులతో నినాదాలు చేస్తున్న కేడీసీసీబీ అధికారులు, ఉద్యోగులు

చిగురుమామిడి: మండల కేంద్రంలో బీజేపీ మండలశాఖ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్‌కుమార్, జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్, నాయకులు బుద్దార్తి మహేందర్, కంది శంకర్, జంగ శ్రీనివాస్‌రెడ్డి, భీమర లక్ష్మణ్, గందె చిరంజీవి, నరేందర్‌రెడ్డి, బాలయ్య, రాజేందర్ పాల్గొన్నారు.

ఉగ్రదాడి పిరికిపంద చర్య

కరీంనగర్ అర్బన్: ఉగ్రవాదుల దాడి పిరికిపందల చర్యని కేడీసీసీబీ ఉద్యోగులు అన్నారు. కేడీసీసీబీ ప్రధాన శాఖ ఆవరణలో ప్లకార్డులతో ఆందోళన వ్యక్తం చేశారు. ఉగ్రవాదులపై కఠినచర్యలు తీసుకోవాలని అన్నారు. తెలంగాణ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఉద్యోగుల సంఘం జిల్లా యూనిట్ అధ్యక్షుడు జి.హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి టి.రాజు, డీజీఎం బ్రహ్మానందరావు, ఎజీఎంలు టి.మహేశ్, ఆర్.నర్సింహరెడ్డి పాల్గొన్నారు.

‘ఈజీఎస్’ నిధులు సక్రమంగా వినియోగించాలి

రామడుగు: మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు గ్రామాల్లో సక్రమంగా వినియోగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కొక్కెరకుంట సింగిల్ విండో చైర్మన్ ఒంటెల మురళీకృష్ణారెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద శుక్రవారం ప్రజావేదికలో భాగంగా ఈజీఎస్ 15వ విడత సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల వారీగా నిర్వహించిన సోషల్ ఆడిట్‌ను అధికారులు జిల్లా అధికారులకు అందజేశారు. మురళీకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం ద్వారా నాటిన మొక్కలనకు సంరక్షించడం లేదన్నారు. కార్యక్రమంలో గోపాల్‌రావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల, డీఆర్‌డీవో అధికారి వేణుమాధవ్, మండల ప్రత్యేకాధికారి అనిల్ ప్రకాష్, ఏపీడీ క్రిష్ణ,ఎంపీడీవో రాజేశ్వరీ, ఏఈ సుమన్, సీనియర్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ శ్రీనివాస్, అధికారులు వెంకటేశ్వర్‌రెడ్డి, ఏపీవో రాధ, సాయి, రమేష్, ముత్తయ్య, కార్యదర్శులు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



సామాజిక తనిఖీలో ప్రజాప్రతినిధులు, అధికారులు